www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -308 గురువారం 23 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రూ.45,500 కోట్ల భారీ పెట్టుబడి

## ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ

### సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగాలు



హైదరాబాద్,: ప్రజావినికిడి, తెలంగాణలో భారీ పెట్టుబడులపై దావోస్‌లో మరో కీలక ఒప్పందం జరిగింది. రూ. 45,500 కోట్ల పెట్టుబడులతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ చేసుకుంది. భారీ పంప్డ్ స్టోరేజీ పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుపై ఒప్పందం జరిగింది. రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల్లో ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో మూడో రోజు తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. తెలంగాణలో రూ. 45,000 కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ఆ సంస్థ అంగీకరించింది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది.

మిగతాది 2లో...



# మహారాష్ట్రలో రైలు ప్రమాదం...

## ప్రయాణికుల మీదకు దూసుకెళ్లిన రైలు...12 మంది మృతి

2లో.

# తెలుగు రాష్ట్రాలకు న్యాయమూర్తులు

తెలంగాణకు నలుగురు.. ఎపికి ఇద్దరు కేటాయింపు



2లో.

# గ్రామసభల్లో ఆందోళనలు బిఆర్ఎస్ కుట్ర

ప్రజలంతా ఆనందంగా దరఖాస్తు చేస్తున్నారు

పదేళ్ల తరవాత రేషన్ కార్డులపై ప్రజల్లో ఆనందం

మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,జనవరి 22: ప్రజావినికిడి,

గ్రామసభల్లో ఆందోళనలు కేవలం బిఆర్ఎస్ కుట్రలతో జరిగినవేనని మంత్రి సీతక్క అన్నారు. అంతటా ప్రశాంతంగా సాగుతున్నాయని, ప్రజలు దరఖాస్తులు అందచేస్తున్నారని అన్నారు. కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభ మయ్యాయి. అయితే గ్రామసభల్లో లబ్దిదారులు ఆందోళనకు దిగారంటూ వస్తున్న వార్తలపై మంత్రి సీతక్క స్పందించారు.

మిగతాది 2లో...

# దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు




2లో.

# రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

రేవంత్ అనాలోచిత నిర్ణయాలతోనే అన్నదాతలఆత్మహత్యలు -కేవలం రైతు సంక్షేమం కోసమేఅధ్యయన కమిటీ

ఈ నెల 24 నుంచి నెల రోజులపాటు రాష్ట్రమంతటా కమిటీ పర్యటన

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ :జనవరి 22: ప్రజావినికిడి,


రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నా రు. రేవంత్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఇ చ్చిన హామీలు అమలు చేయకపోవడంతోనే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. రైతు ఆత్మహత్యలపై వే సిన తమ కమిటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యం లేదని, కేవలం రైతాంగానికి అండగా నిలబడాలన్న ఆలోచన తప్ప ఇంకేం లేదని స్పష్టం చేశారు. బుధవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సమావేశమైన అధ్యయన కమిటీ తొలి సమావేశం జరిగింది. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఆదిలాబాద్ బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్న రైతు విషాద ఘటనే ఈ కమిటీ వేయడానికి కారణం అని పేర్కొన్నారు.



# హైదరాబాద్‌లో కొత్తగా హెచ్‌సీఎల్ టెక్ సెంటర్

3.20 లక్షల విస్తీర్ణంలో క్యాంపస్ ఏర్పాటు

విస్తరణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం




# బిఆర్ఎస్ రైతు ధర్నాకు హైకోర్టు అనుమతి





# తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చుతాం...

## మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం చేస్తాం: రేవంత్ రెడ్డి

తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్న సీఎం

డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తామన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి

తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేక రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ డ్రైపోర్టును సమీపంలోని మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తామన్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్, సీఐఐ, హీరో మోటో కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 23 జనవరి 2025

# కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి..

### జగిర్ పీరంచెరువు గ్రామ గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్... బండ్లగూడ మేయర్ లతా ప్రేమ్ గౌడ్...





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): జనవరి 22, కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రాజేంద్రనగర్ నిజకవర్గం బండ్లగూడ జగిర్ మున్సిపల్ కార్పొరేషన్ జగిర్ గ్రామం, పీరంచెరువు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వార్డు సభ ప్రభుత్వ అధికారులు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సం"లు అధికారంలో ఉన్న ఏ ఒక్క నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు,డబుల్ బెడ్ రూమ్ లు లేవు, ఇళ్ల స్థలాలు లేవు,కొత్త పెన్షన్ లు లేవు దళితులకు మూడు ఎకరాల భూమి లేవు, నిరుద్యోగ భృతి లేదు, ఇంటికొక ఉద్యాగం లేదు,కెజి టీ పీజీ ఉచిత విద్య లేదు లక్ష రుణమాఫీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ. 500 లకే వంట గ్యాస్,డీఎస్సీ గ్రూప్ 1, గ్రూప్ 2 ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని మంచి పథకాలు ప్రజలకోసం చేసిందని సిఎం రేవంత్ రెడ్డి అన్న ప్రతిక్షణం ప్రతి రోజు ప్రజల అభివృద్ధికై పాటుపడుతున్నారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూ అప్పులు తీర్చేందుకు కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ లతా ప్రేమ్ గౌడ్, కమిషనర్ అధికారులు డీఈఓ,ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్,కార్పొరేటర్ శేఖర్,కార్పొరేటర్ ఖాజా, ప్రేమ్,అంకం శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి.. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### సుల్తాన్ పల్లి గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి





ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 22, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని సుల్తాన్ పల్లి గ్రామస్తులు సంక్షేమ పథకాలు సాద్వినియోగం చేసుకోవాలని సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన లో భాగంగా బుధవారం నాడు శంషాబాద్ మండల కేంద్రం సుల్తాన్ పల్లి గ్రామంలో గ్రామ సభలో మాజీ సర్పంచ్ దండు ఇస్తారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ భరోసా,రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను, అనర్హులను గుర్తించడానికి, అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్ని , స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్,పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్,మాజీ వార్డ్ సభ్యులు,సుల్తాన్ పల్లి గ్రామస్తులు తదిరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి..

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

ప్రజావినికిడి,(షాద్ నాగర్)):

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని పలు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ తీశారు. ర్యాలీ ఎమ్మార్వో కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీలో విద్యార్థులతో పాటు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యాశాఖ అధికారులుమున్సిపల్ అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వేగ పరిమితికి మించి వాహనాలు నడపొద్దని, కచ్చితంగా హెల్మెట్ ధరించి బైక్ నడపాలని,సీటు బెల్టు ధరించి కారు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ప్రజల్లో అవగాహన కోసమే విద్యార్థులతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.



# సంగమేశ్వర లాడ్జిలో మహిళా శవం లభ్యం..

### కందివనం గ్రామానికి చెందిన శివలీలగా గుర్తింపు.. మూడు రోజుల నుండి కనపడట్లేదని నందిగామ పిఎస్ లో ఫిర్యాదు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):


రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కందివనం గ్రామానికి చెందిన శివ లీల వయసు(35) షాద్ నగర్ లోని సంగమేశ్వర లాడ్జిలో మూడు రోజుల కిందట వచ్చిందని సంగమేశ్వర లాడ్జి వారు తెలిపారు. లాడ్జ్ వాళ్లకు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చి చూడగా బెడ్ పైన శవం కనిపించడంతో పుటావుటిన అంబులెన్సు పిలిపించి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. కందివన గ్రామానికి చెందిన కుమార్ భార్య శివలీలగా గుర్తించారు. కుమారు అనే వ్యక్తి 12 నెల క్రితం యాక్సిడెంట్లో మరణించారని తెలిపారు. భర్త చనిపోయినప్పటినుండి శివలీల తండ్రి గ్రామమైన నర్సప్ప గూడ గ్రామంలో నివాసం ఉండేదని, శివలీలకు 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడని తెలిపారు. శివ లీల తండ్రి గోల్కొండ అంజయ్య నర్సప్ప గూడకు చెందినవారుగా గుర్తించారు. పోలీస్ దర్యాప్తు కొనసాగుతుంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తాం.



(మహేశ్వరం):జనవరి 22,ప్రజావినికిడి, : ప్రజా పాలన లో భాగంగా బుధవారం రోజున మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలో నిర్వహించిన గ్రామసభలో ఆందోజు లక్ష్మీనాచారిఅందోజు లక్ష్మాచారి కాంటెస్ట్ కార్పోరేటర్ ఇందిరమ్మ ఇండ్లకు అధ్యక్షులు, నవీన్ గౌడ్ కార్పొరేటర్ మాజీ సర్పంచ్ పందు గౌడ్ కోఆప్షన్ జంగయ్య గౌడ్ 27 పద్మశ్రీ మైల మీర్పేట్ అధ్యక్షురాలు మున్సిపాలిటీ వైష్ణవి స్పెషల్ ఆఫీసర్ ఎస్ వెన్నెల వార్డు అధికారి బి.సురేందర్రెడ్డి బిల్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణాచారి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒకరికి గ్యారంటీ పథకాలు అమలు జరుగుతాయి అన్నారు. మహాలక్ష్మి గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. అంతేకాకుండా గ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు..భూమి లేని పేదవాళ్ళకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000..భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి 12,000 ఈ విధంగా ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని తెలియజేశారు. అనాజ్ పూర్ గ్రామంలో నివసించే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని. సామాజిక భవనాలు నిర్మిస్తామని.. ఇల్లు కట్టుకోవడానికి భూమిలేని పేరు పేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామని తెలియజేయడం జరిగింది.

# రాష్ట్ర అంటి నారకోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ సాలియా ఐపీఎ స్ ని,శ్రీ సాయి చైతన్య ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజయ రంగ



ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 22: పోలీస్ కమాండర్ కంట్రోల్ లో రాష్ట్ర అంటి నారకోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ సాలియా ఐపీఎ స్ ని, శ్రీసాయి చైతన్య ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా లయన్స్ క్లబ్ జిల్లా 320-డి చైర్మన్ లయన్ డాక్టర్ కొట్టం జంగ య్య యాదవ్ మరియు వారితో పాటి లయన్స్ క్లబ్ కొత్తపేట అధ్యక్షులు లయన్ కర్ణ శ్రీనివాస్,లయన్ డాక్టర్ బి.విజయ్ రంగ జిల్లా చైర్మన్ హెల్త్ క్యాంప్స్ మాదక ద్రవ్యలు, మత్తుపదార్థాల వినియోగము తెలంగాణ రాష్ట్రము లో పెడదోవ పట్టగుండా ముఖ్యముగా యువత కు అవగాహన కల్పించడానికి లయన్స్ క్లబ్ సభ్యులలో కొంతమందిని ఎన్నిక చేసి వారికి అవగాహనా శిక్షణ శిబిరము అంటి నారకోటిక్ బ్యూరో తరపున ఇస్తారు.

# షాద్ నగర్ పట్టణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షునిగా వావిలాల సుజీవన్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):

షాద్ నగర్ పట్టణ ప్రజల సుపరిచితుడు, మాజీ వార్డ్ మెంబర్, అన్న అంటే నేను మీ వెంటే ఉన్న అనే నాయకుడు, తను నమ్మిన సిద్ధాంతం కోసం నిక్కచ్చిగా వ్యవహరించే మనస్తత్వం గల మనిషి, ముక్కుసూటితనం, పదవిలో లేకున్నా తన వార్డు ప్రజల కోసం నిరంతర శ్రమ కృషి, పార్టీ కోసం పరితపించే మనస్తత్వం,నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే నైజం,కొన్ని సంవత్సరాలుగా వినాయక మంటపం ఏర్పాటు సామాజిక బాధ్యతగా ప్రజలందరి మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించే గుణం, చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ అభిమానించే ఆయన వ్యక్తిత్వం,ఇటు కుటుంబ పరంగా అటు రాజకీయపరంగా మరో వైపు సామాజికపరంగా తన నైతిక బాధ్యతను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న వావిలాల సుజీవన్ ను బ్రాహ్మణ పరిషత్ షాద్ నగర్ పట్టణ అధ్యక్ష పదవి ఏకగ్రీవంగా వరించింది. అధ్యక్ష పదవి వరించిన శుభ సందర్భానా బ్రాహ్మణ పరిషత్ షాద్ నగర్ పట్టణ అధ్యక్షునిగా నియమించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ మనసా వాచా కర్మణా అధ్యక్ష పదవికి సంపూర్ణ న్యాయం చేస్తానని, భేద భావాలకు తావు లేకుండా నిత్యం బ్రాహ్మణ పరిషత్ అభివృద్ధికై పాటుపడతానని తెలిపారు.

# ఆరోగ్య మిత్రాలకు నిరాశ



ప్రజా వినికిడి, (హైదరాబాద్) :

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్య మిత్రాలకు గతంలో సమ్మె కాలంలోఇచ్చిన హామీ ప్రకారం డాటా ఎన్ట్రీ ఆఫీసర్ క్యాడర్ మార్చి జీతాలను పెంచండని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేడు రేపు అంటూ అధికారులు కాల యాపన చేయడంతో రాష్ట్రంలోని దాదాపు వెయ్యి మంది ఆరోగ్య మిత్రాలు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ ట్రస్టులోని ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరగా తమ యొక్క క్యాడర్ మార్పు చేయాలి లేదంటే భవిష్యత్తులో మరోసారి ట్రస్ట్ ముట్టడితో పాటు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య డిమాండ్ చేశారు.

# ధర్మాన్ని కాపాడేందుకే దాడి చేస్తే
# మరి చట్టాలు ఎందుకు పోలీసులు ఎందుకు: టీజేఎస్ఎస్

**రియల్టర్ అనుచరుడిపై ఎంపీ ఈటల దాడి**

**ఆపై దాడికి దిగిన ఎంపీ అనుచరులు, ఇద్దరికి గాయాలు**

**ప్లాట్లు కొన్నవారిని ఇబ్బంది పెడుతున్నారంటూ కొట్టిన వైనం**

**తన పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి వస్తే అందరిపై దాడి చేస్తారా.?**

**దాడిని ఖండించిన తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం**



హైదరాబాద్ (ప్రజా వినికిడి)
సుధీర్ఘ రాజకీయ జీవితంలో సౌమ్యుడిగా పేరున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. ఆవేశానికి లోనయ్యారు పేద ప్రజలు కొనుక్కున్న స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు వారికి అనుమతులు రాకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ ఓ రియల్ వ్యాపారి అనుచరుడిపై చేయి చేసుకున్నారు. ఆ వెంటనే ఈటల అనుచరులు గుండాల వలె అతనిపై దాడికి పాల్పడ్డారు. దీంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా పోచారం మునిసిపల్ పరిధిలోని కొర్రెముల ఏకశిలానగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్లాట్ల బాధితుల తరపున ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం 5స్థల పరిశీలనకు వెళ్లారు. ఆ సమయంలో వెంచర్‌లోనే ఉన్న సదరు రియల్ వ్యాపారి అనుచరులను గమనించిన బాధితులు. తమను ఇబ్బందులకు గురి చేస్తున్నది వారేనంటూ ఎంపీకి చూపించారు. దీంతో ఈటల ఆవేశంతో వేగంగా వెళ్లి రియల్ వ్యాపారి అనుచరుడు రఫీక్ చెంప చెళ్లుమనిపించారు. వెంటనే ఈటల చుట్టూ ఉన్న ఆయన అనుచరులు ఇష్ట రాజ్యాంగ చట్టం అంటే భయం లేకుండా రఫీక్‌తోపాటు మరో వ్యక్తి గ్యార ఉపేందర్‌పైనా దాడి చేశారు. ఈ దాడిలో రఫీక్, ఉపేందర్‌లకు గాయాలయ్యాయి. రఫీక్‌కు తీవ్ర గాయాలు కావడంతో అతడు గాంధీ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. కాగా తమపై దాడికి పాల్పడ్డ ఎంపీ ఈటల రాజేందర్, ఆయన అనుచరులపై రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుచరుడు గ్యార ఉపేందర్, పోచారం ఐటీ కారిడార్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈటలతోపాటు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కాలనీ వాసులు శివారెడ్డి, జుబేర్ అక్రమ్, మరో 20 మంది కలిసి తమపై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఎంపీ ఈటల రాజేందర్‌పై ఫిర్యాదు అందిందని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి ధ్రువీకరించారు.

### ధర్మాన్ని కాపాడేందుకే: ఈటల రాజేందర్

ఏకశిలానగర్ ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూతన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎవరిపైనా చేయి చేసుకోలేదన్నారు. కానీ ఈ వ్యవస్థను చూసి తట్టుకోలేక. ప్రజల ఓట్లతో గెలిచిన బిడ్డగా పేదల పక్షాన నిలబడి ధర్మాన్ని కాపాడాటానికే ఈ విధంగా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు. ఎంపీ వచ్చి ఏం పీకుతాడు.?' అని వారు అన్నట్లు తనకు తెలిసిందని, వారికి ఇచ్చిన 'పనిష్మెంట్'ను తాను తప్పుగా భావించడం లేదని అన్నారు. అన్యాయానికి అండగా ఉన్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. ఏకశిలానగర్‌లో దౌర్జన్యాలపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, నవీన్ మిత్తల్‌కు, కలెక్టర్‌కు, సీపీకి లేఖ రాస్తానన్నారు. వారు స్పందించి ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు.

### చాలామంది భూములు కబ్జా చేశారు, దాడులతో సమస్య తీరుస్తారా.?

మల్కాజిగిరి నియోజకవర్గానికి ఈటల రాజేంద్ర మొదటి సారి ఎంపీ అయ్యారు. దేశంలోని అతి పెద్ద నియోజకవర్గాల్లో ఒకటి మల్కాజిగిరి. అంతే కాదు మొత్తం హైదరాబాద్, చుట్టుపక్కల ఉన్న నియోజకవర్గం, భూముల విషయంలో లెక్కపెట్టలేనన్ని వివాదాలు ఉంటాయి. పేదల పేరుతో కబ్జాలు చేసేవాళ్లు. నిజంగా దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్నా. నివాసం ఉంటున్న హక్కుల్లేని పేదలు చాలా మంది ఉంటారు. ఈ భూ వివాదాలపై ఎన్నో కేసులు నమోదవుతూ ఉంటాయి. ఇలా ప్రతి వివాదంలో దాడి చేసుకుంటూ వెళ్తే సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటదా.? అని ఎంపీ ఈటలను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఈటలపై కేసు నమోదు..

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు రాయడంతో ఆయనపై కేసు నమోదైంది. గ్యార ఉపేందర్ ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేశారు పోచారం పోలీసులు. బి ఎన్ బి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశారు. %వా%ఏకశిలా నగర్ లో సెక్యూరిటీ డ్యూటీలో ఉండగా తనపై ఈటల రాజేందర్ తో పాటుగా మరో 30 మంది దాడి చేశారంటూ ఉపేందర్ తన పిర్యాదులో వెల్లడించారు. ఈటలతో పాటుగా మరో 30 మందిపై కూడా కేసులు బుక్ చేశారు పోలీసులు. ఈటలతోపాటు ఏనుగు సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి, బస్వరాజ్, బుబ్బెర్ అక్రమ్ లపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఉంటూ..

ప్రస్తుతం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్ ఉన్నారు. ఇదే సమయంలో ఆయన తన స్థాయిని మరిచి దాడి చేయడంపై బీజేపీ హై కమాండ్ సైతం ఆశ్చర్యానికి గురైనట్టు చర్చ జరుగుతోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఈటలకు ఇస్తే పరిస్థితి ఏమిటని ఇలా చిన్నచిన్న వాటికి ఆవేశానికి గురై దాడులకు పాల్పడితే పార్టీ పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ రాష్ట్ర అధ్యక్షునిగా పగ్గాలు ఇస్తే రాష్ట్రంలో అనేక సమస్యలు ఉంటాయి ఇక పరిష్కారం కోసం ధర్మాన్ని కాపాడుతానంటూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని దాడులు చేస్తారో ఏమో ఆయనకే తెలియాలి.

### దాడిని ఖండించిన టిజేఎస్ఎస్

ఎంపీ ఈటల రాజేందర్ పేదలను ఇబ్బంది పెడుతున్నారని తన స్థాయిని మరిచి ఓ వ్యక్తిపై దాడి చేయడం సంచలనంగా మారుతోంది. ఎంపీ అయినంత మాత్రాన ఓ వ్యక్తిపై దాడి చేయడం చట్ట ప్రకారం సమ్మతం కాదు. ఈటల దాడి చేశారని చెప్పి తర్వాత ఆయన అనుచరులు గుండాల వలె ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారిని చితకబాదారు. అంతమంది ఒకేసారి దాడి చేసినప్పుడు దెబ్బలు తట్టుకోలేక వారికి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహించేవారు ఎంపీ ఈటల రాజేందర్.? ఆయన అనుచరులమని చెప్పుకుంటూ గుండాల వలె దాడి చేసిన వాళ్ళ.? రియాల్టర్ తప్పు ఉందా లేదా అన్నది కాదు. ఇలా దాడులు చేయించడం అనేది మంచి పద్ధతి కాదు అన్న సంగతి ఈటలకు తెలియదా.? తన ఎంపీ నియోజకవర్గంలో అనేక స్థలాలు కబ్జాకు గురయినాయి అందరూ తన వద్దకు వస్తే ఇలానే దాడులు చేస్తూ ధర్మాన్ని కాపాడేందుకే అంటే మరి చట్టం ఎందుకు పోలీసులు ఎందుకు అన్నదానిపై సర్వత్ర విమర్శలు వెల్లువెతుతున్నాయి. దానికి తోడు ప్రెస్ మీట్ పెట్టి తన దాడిని సమర్థించుకోవడం హాస్యస్పదంగా మారిందని టీజేఎస్ఎస్ భావిస్తోంది. ఈటెల 25 ఏళ్ల రాజకీయంలో ఎన్నో అవినీతి అక్రమాలు చూడలేదా.? వందల కోట్ల స్కాములు చూడలేదా.? కేవలం తన మాటలతో సమస్య తీరిపోయే చిన్నపాటి సమస్యను పరిష్కరించలేక దాడి చేయడం సబబు కాదని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం భావిస్తుంది.

## ఎల్లంపల్లి ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

**గ్రామ సభలో ఎమ్మెల్యే, అధికారులను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు..**



ప్రజావినికిడి,( షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎల్లంపల్లి లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని తెలిపారు.గ్రామ సభ అనంతరం గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.గ్రామ సభకు విచ్చేసిన అధికారులను, ఎమ్మెల్యేని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తహసిల్దార్ పార్థిసారధి, ఎంపీడీఓ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నాలెడ్జి అసెస్మెంట్ టెస్ట్ లో సత్తా చాటిన చైతన్య విద్యార్థులు...




ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 22::గాయత్రి నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జి అసెస్మెంట్ టెస్ట్ లో గాయత్రి నగర్ విద్యార్థిని విద్యార్థులు తమ సత్తా ను చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గాయత్రీ నగర్ ప్రిన్సిపల్ సాయి గీతా మాట్లాడుతూ, ఐదుగురు విద్యార్థులు వెయ్యి రూపాయల చొప్పున బహుమతిని 18 మంది విద్యార్థులు మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లను 13 మంది విద్యార్థినీ విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లను మొత్తంగా 36 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్ష అందు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ ఏజీఎం సతీష్ గారు ఆర్ ఐ రవీందర్ రెడ్డి గారు కోఆర్డినేటర్ రఘు వంశి గారు డీన్ నవీన్ సి బ్యాచ్ ఇంచార్జ్ సాయి టెస్ట్ ఇంచార్జ్ హరి ప్రసాద్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నరక కూపంగా మారుతున్న అంబర్ పేట్ డివిజన్



ప్రజావినికిడి, (అంబర్ పేట్):
అంబర్పేట్ డివిజన్ నరక కూపంగా మారిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా డివిజన్ తయారైందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ మైలారం రాజు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గతంలో పటేల్ నగర్ హనుమాన్ మందిరం ప్రక్కన ఉన్న చెత్త వేసే స్థలం రాను రాను పటేల్ నగర్ నుండి న్యూ ప్రేమ్ నగర్ గ్రీన్ ల్యాండ్ వరకు పేరుకపోవడం జరుగుతుందని అన్నారు. చెత్తా స్థలం నుండి పక్కకు జరిగితే చాలు అది మా బస్తీ కాదు, అది మా పరిధిలో లేదు అన్నట్లు పటేల్ నగర్ నుంచి ఇప్పుడు ప్రేమనగర్ వరకు చెత్త వేసే స్థలం మారిందని దీనికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అధికారులు ఒక పక్క నుండి వేరే పక్కకు మారితే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. న్యూ ప్రేమ్ నగర్ హోటల్ గ్రీన్ ల్యాండ్ వద్ద ఒక మినీ డంపింగ్ యార్డ్ ని తయారు చేసి ప్రేమ్ నగర్ మొత్తానికి దోమలతో ఈగలతో చెత్తా చెదారంతో తయారు చేసి స్థానికులను అనారోగ్యాల పాలు చేస్తూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. హోటల్ గ్రీన్ ల్యాండ్ వద్ద నుండి పటేల్ నగర్ వరకు రోడ్డు మీద మొత్తం వాహనాల పార్కింగ్ చేస్తూ, ఎక్కడి నుండో వచ్చి ఈ రోడ్డు మీద పార్కింగ్ చేసి రాకపోకలకు అసౌకర్యం కలగజేస్తూ ఇక్కడ పార్కింగ్ ఏందని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని ఘాటుగా స్థానికులనే బెదిరిస్తున్నారని తెలిపారు. వాహనాల పక్కకు చెత్త వేస్తూ మలమూత్ర విసర్జన చేస్తూ అక్కడ నుంచి స్థానికులు, మహిళలు వెళ్లదారి కావడంతో ముక్కు మూసుకొని వెళ్ళే పరిస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. పార్కింగ్ విషయమై గతంలో ఎన్నోసార్లు అధికారులకు. ట్రాఫిక్ పోలీసులకు విన్నవించుకున్నా చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లు వ్యవస్థ తయారైందన్నారు. రాను రాను ఈ ప్రాంతాన్ని మురికి కూపంగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రీన్ ల్యాండ్ వద్ద గల పాన్ షాప్ దగ్గర రోడ్డుపైనే బైకులను పార్కింగ్ చేస్తూ లోపలికి వెళ్లడానికి కూడా ఇబ్బంది కలుగజేస్తూ రాత్రి 12 గంటలు, ఒంటిగంట వరకు ఇక్కడ ఒక అల్లరి మూకల అడ్డా తయారవుతుందన్నారు.కాలనీ లోపలికి ఒక ద్విచక్ర వాహనం వెళ్లకుండా పార్కింగ్ చేస్తూ స్థానికులను నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేదంటే రాబోయే కాలంలో వీటిపై స్థానిక బస్తీ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీజేపీ నియోజక వర్గ జాయింట్ కన్వీనర్ మైలారం రాజు హెచ్చరించారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



### లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా

# యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కవిత..

**గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కవిత వెంట ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**

**టెంపుల్ సిటీ ఆఫ్ నేషన్ గా యాదాద్రి..**

**యాదాద్రి లో ఉన్నటువంటి పుష్కరిణి విరజా నదిగా ప్రజలు భావిస్తారు..**

**1200 కోట్ల రూపాయలతో ఆలయం నిర్మించడానికి లక్ష్మీ నరసింహ స్వామి కెసిఆర్ కు శక్తిని ప్రసాదించాడు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
స్వయానా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కెసిఆర్ కు శక్తిని ప్రసాదించి ఆలయ నిర్మాణానికి పూనుకునేలా కృప కల్పించాడని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఏళ్ల తరబడి నిలబడేలా తెలంగాణ ప్రజల కొంగుబంగారంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కేసీఆర్ మహాద్భుతంగా నిర్మించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ఎమ్మెల్సీ కవిత యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ లో పాల్గొని అనంతరము స్వామివారిని దర్శించుకోగా వేద పురోహితులు ఆమెను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 1200 కోట్ల రూపాయలతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సుందరంగా నిర్మించారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన చిన్న చిన్న పనులను కూడా పూర్తి చేయాలని ఆమె కోరారు. రాజకీయాలకు అతీతంగా గుడిని అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, ప్రతినెల ఒకరోజు నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. 5 రూపాల్లో ఇక్కడి లక్ష్మీనరసింహస్వామిని ఆరాధిస్తూ ఉంటామని, లక్ష్మీ నరసింహ స్వామి దయ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని, గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులకు, తెలంగాణ జాగృతి నాయకులకు కార్యకర్తలకు లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహం వలన విశేషమైన శక్తి లభించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత వెంట ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తో పాటు మాజీ విప్ సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, కిషోర్,బిక్షమయ్య గౌడ్,క్యామా మల్లేష్, మాజీ ఎమ్మెల్సిలు ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ జాగృతి నాయకులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,అశేష భక్తజనం

# ట్రంప్ చర్యలపై భారత్ నిశిత పరిశీలన




హైదరాబాద్,జనవరి 22:ప్రజా వినికిడి, అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు.

కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

--------------------

# ఆకాశంలో అద్భుతం

### ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




హైదరాబాద్,జనవరి 22:ప్రజా వినికిడి,
ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోల దృశ్యం ఆవిష్కృతమైంది. సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చిన శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరికరాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు. ఈ ఖగోళ దృశ్యం మంగళవారం రాత్రి ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయం అయిన 45 నిమిషాల తర్వాత ఈ అద్భుతం కనిపించింది. ఈ కలయిక దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. కొన్ని వారాల పాటు ఈ అరుదైన గ్రహాల అమరిక కనిపించనుంది. రోజూ చీకటి పడిన తర్వాత నైరుతి దిక్కున శుక్రుడు, శని గ్రహాలను రెండు గంటల పాటు చూడొచ్చని, బృహస్పతి ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది, తూర్పున అంగారక గ్రహం కనిపిస్తుందని నాసా తెలిపింది. భారత్‌లో ప్రతి నగరం నుంచి ఈ గ్రహాల కవాతును చూసే అవకాశం ఉంటుంది. ఇలాంటి దృశ్యం ఫిబ్రవరి 28వ తేదీన మరోసారి సాక్షాత్కారం కానుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆకాశంలో ఆరు నుంచి ఏడు గ్రహాలు ఒకే వరుసలో రావడం చాలా అరుదుగా జరిగే సంఘటన.

# ఆర్జీకర్ కేసులో అందరి వాదనలు వింటాం

### బెంగాల్ సర్కార్ పిటిషన్‌పై సిల్దా కోర్టు వెల్లడి

### కేసును సోమవారానికి వాయిదా

కోల్‌కతా,జనవరి22:ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో.. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్ రాయ్, సీబీఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది. కాగా, ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సీబీఐ వ్యతిరేకించింది. కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని.. ఇందులో జోక్యం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

-------

# యూజర్లకు ఎయిర్‌టెల్ షాక్

### రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి డేటా తొలగింపు

హైదరాబాద్,జనవరి 22:ప్రజా వినికిడి, ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ యూజర్లకు షాకిచ్చింది. ఇప్పటికే అందిస్తున్న రెండు రీఛార్జి ఎ÷-లాన్లపై ఇచ్చే డేటాను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌టెల్ రూ.509 ఎ÷-లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రీఛార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఇక రూ.1,999 రీఛార్జి ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్ 365 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రెండు రీఛార్జి ప్లాన్లపై ఇంతకు ముందు డేటా కూడా అందించేది. తాజాగా ఆ సదుపాయాన్ని తొలగించింది. త్వరలోనే జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని తెలుస్తోంది. అది అందిస్తున్న రూ.479, రూ.1999 ఎ÷-లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని ఓ టిప్‌స్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్సెమ్మెస్‌తో పాటు డేటా కలగలిపిన ఎ÷-లాన్‌లు అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అవసరం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ఎ÷-లాన్లు తీసుకురావాలని ఆయా కంపెనీలను టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) తాజాగా ఆదేశించింది. స్పెషల్ టారిఫ్ వోచర్లు తీసుకురావాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌టెల్ తన రెండు రీఛార్జి ఎ÷-లాన్లలో డేటాను తొలగించింది. త్వరలో జియో కూడా ఇదే బాటలో పయనించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

-----

# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

### హాజరైన జలవనరుల అభివృద్ధి మాజీ చైర్మన్ ప్రకాశ్



హైదరాబాద్,జనవరి 22:ప్రజా వినికిడి,
కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. దీనిలో భాగంగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్‌ను కమిషన్ ప్రశ్నించింది. కమిషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అఫిడవిట్ సమర్పించినట్లు వి.ప్రకాశ్ తెలిపారు. ఎవరి మద్దతూ అవసరం లేదని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ఆయనకు బదులిచ్చారు. రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా పని చేస్తామని చెప్పారు. తమ ముందు ఎవరూ రాజకీయ ఉపన్యాసాలు చేయవద్దన్నారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు ప్రకాశ్ తెలిపారు. స్థిరీకరణకూ ఎక్కువ నీరు అవసరం కాబట్టి చేపట్టారన్నారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా అని కమిషన్ ప్రశ్నించింది. విశ్రాంత ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ప్రకాశ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫారసును ప్రభుత్వం గౌరవించిందని చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకునే కాళేశ్వరం నిర్మించారన్నారు.

# అప్పుడు ఐటి..ఇప్పుడు ఎఐ

### ఏఐ యూనివర్సిటీలో భాగస్వాములు కండి -బిల్‌గేట్స్‌ను కోరిన సిఎం చంద్రబాబు



దావోస్ జనవరి 22:ప్రజా వినికిడి,
గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సీఎం కోరారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రో సాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయా యని చంద్రబాబు గుర్తు చేశారు. దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. సీఈవో హెల్త్ ఇన్నొవేషన్, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆఫ్రికా తరహాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. బిల్‌గేట్స్ సలహాలు రాష్ట్ర ఐటీ అభివృద్ధికి దోహదపడతాయన్నారు.

చాలాకాలం తర్వాత చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బిల్‌గేట్స్‌తో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. '1995లో ఐటీ, 2025లో ఏఐ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిను చాలా కాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తన సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతకుముందు బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని నెలకొల్పడం ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మారి పోయిన విషయాన్ని ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు గుర్తు చేశారు. అలాగే దక్షిణ భారతదేశంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గేట్‌వేగా నిలపాలని కోరారు. ఇక శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ÷ూష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్ బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని సైతం అందించాలంటూ బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు కోరారు. మీ సహకారంతో స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా తమ ప్రభుత్వం పని చేస్తుందని బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక




# వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ




కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఓటీటీ వల్లనే సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి : అక్షయ్‌కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకొచ్చాడు.

# ఆటోడ్రైవర్‌ను కలిసిన సైఫ్



ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై తన ఇంట్లో ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాకు కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ రక్తంతో తడిసిపోయాడని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

# సినిమా రంగం నాకు ఇష్టం లేదు : నిత్యా మేనన్



మలయాళ భామ నిత్యా మేనన్ కు దక్షిణాదిలోనే కాదు... బాలీవుడ్ లో కూడా మంచి గుర్తింపు ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిత్య మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు సినిమా రంగం అంటేనే ఇష్టం లేదని ఆమె చెప్పారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా జీవితాన్ని అనుభవించాలనేది తన కోరిక అని... ఏదైనా అవకాశం వస్తే మరో రంగంలోకి వెళ్లాలని కూడా ప్రయత్నించానని తెలిపారు. అయితే జాతీయ అవార్డు తన ఆలోచనలను మార్చిందని చెప్పారు. ఉత్తమ నటిగా తాను అందుకున్న పురస్కారం తన సినీ జీవితానికి ఒక మార్గాన్ని చూపించిందని అన్నారు. మరోవైపు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత బయోపిక్ లో నిత్యా మేనన్ నటించాల్సి ఉంది. నిత్య కథానాయికగా జయలలిత బయోపిక్ చేస్తున్నట్టు 2019లో ప్రియదర్శిని అనే యువ దర్శకురాలు ప్రకటించారు. 'ది ఐరన్ లేడీ' అనే టైటిల్ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. ఇది జరిగి ఐదేళ్లు దాటుతున్నా సినిమా మాత్రం పట్టాల పైకి ఎక్కలేదు. జయ బయోపిక్ పై నిత్య మాట్లాడుతూ... బయోపిక్ చేయాలని తాము ఎంతో ఆశపడ్డామని చెప్పారు. అయితే తాము సినిమాను ప్రకటించిన తర్వాత అదే కథతో 'తలైవి' అనే మూవీ వచ్చిందని తెలిపారు. కొంత కాలానికి 'క్వీన్' పేరుతో వెబ్ సిరీస్ వచ్చిందని చెప్పారు. ఈ రెండు విడుదలయ్యాక... తాము సినిమా చేస్తే రిపీట్ చేసినట్టు అవుతుందని... అందుకే ఆ సినిమాను పక్కన పెట్టేశామని తెలిపారు.

# మోనాలిసా. కుంభమేళా టు బాలీవుడ్



ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ప్రతి రోజు ఎన్నో చిత్ర విచిత్రాలు జరుగుతూ ఉంటాయి. అయితే కొన్ని మాత్రమే సోషల్ మీడియాలో వైరల్ అవుతాయి. కుంభమేళా ఆరంభం అయినప్పటి నుంచి ఒక అమ్మాయి గురించి ప్రముఖంగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆ అమ్మాయి పేరు మోనాలిసా. ఇండోర్‌కి చెందిన మోనాలిసా ఫ్యామిలీ కుంభమేళాలో పూసల దండలు, రుద్రాక్ష దండలు అమ్ముకోవడానికి వెళ్లారు. కుంభమేళాలో కొందరు యువకులు ఈమెను చూసి చాలా అందంగా ఉంది అంటూ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆమె కళ్లు చాలా స్పెషల్‌గా ఉన్నాయంటూ ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. కుంభమేళాకు వెళ్లిన వారిలో చాలా మంది ఇప్పుడు మోనాలిసా ఎక్కడ ఉంది అంటూ వెతకడం మొదలు పెట్టారు. ఆమె ఎక్కడ కనిపిస్తే అక్కడ గుంపులుగా ఏర్పడి ఆమెతో సెల్ఫీకి ఎగబడుతున్నారు. ఆమెను కాపాడేందుకు ఒకానొక సమయంలో ఫ్యామిలీ మెంబర్స్‌కి చాలా ఇబ్బందిగా మారింది. సోషల్ మీడియాలో అప్పుడప్పుడు ఇలా వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం. మోనాలిసా సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే ఎవరో ఒకరు కచ్చితంగా పిలిచి సినిమా ఆఫర్లు ఇస్తారని అంతా భావించారు. అనుకున్నట్లుగానే బాలీవుడ్ నుంచి మోనాలిసాకి సినిమా ఆఫర్ వచ్చింది. అయితే సినిమా ఆఫర్ పై మోనాలిసా స్పందన ఏంటి అనేది చూడాలి. ! బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా తన సినిమాలో కుంభమేళా మోనాలిసాకి ఛాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. త్వరలోనే మోనాలిసాను కలుస్తాను అన్నాడు. అయితే ఆయన తీయబోతున్న సినిమా ఏంటి, ఆమెను ఏ పాత్ర కోసం ఎంపిక చేయబోతున్నది క్లారిటీ ఇవ్వలేదు. నటిగా చేసే ఉద్దేశ్యం మోనాలిసాకు ఉందా అంటూ కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ వంటి అతి పెద్ద ఇండస్ట్రీలో నటించే అవకాశాల కోసం లక్షల మంది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి అవకాశం వస్తే మోనాలిసా వదులుకోదు అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మోనాలిసా మేకోవర్ మార్చేసింది. ఇటీవల ఒక బ్యూటీషన్ సోషల్ మీడియాలో మోనాలిసా వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో మోనాలిసాకి మేకోవర్ చేసింది. ఆ వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మోనాలిసా ఈమధ్య సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది కానీ, ఆమె ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్, ఎక్స్ ఖాతాలు చాలా కాలంగా ఉన్నాయి. ఆమె వీడియోలను షేర్ చేస్తూ ఉండేది. కానీ ఆ వీడియోలు పెద్దగా వైరల్ కాలేదు. కానీ అనూహ్యంగా ఇప్పుడు మోనాలిసాకి మంచి గుర్తింపు దక్కింది. మోనాలిసా కళ్లలో ఉన్న ప్రత్యేకత కారణంగా కచ్చితంగా బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నటిగా తనను తాను నిరూపించుకుంటే కచ్చితంగా సినిమా ఇండస్ట్రీలో ఈమెకు మంచి ఫ్యూచర్ ఉంటుంది. అయితే సినిమాల ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్తలు

# వీల్‌చైర్‌పై రష్మిక

## త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు



నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌ఛైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌ఛైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613